# 908 కళాశాలలు.. 3.93 లక్షల సీట్లు

- 3 విడతలుగా 'దోస్త్'
- షెడ్యూల్ విడుదల.. నేటి నుంచి రిజిస్ట్రేషన్
- జూన్ 30న తరగతులు ప్రారంభం




ఈనాడు, హైదరాబాద్: డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్-తెలంగాణ(దోస్త్) ద్వారా డిగ్రీ ప్రవేశాలను మూడు విడతలుగా చేపట్టనున్నారు. విద్యార్థులు శనివారం నుంచి రూ.200 చెల్లించి తొలి విడత ప్రవేశాలకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మూడు విడతల ప్రవేశాలు ముగిసిన అనంతరం జూన్ 30న మొదటి సెమిస్టర్ తరగతులు ప్రారంభమవుతాయి. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో శుక్రవారం విద్యామండలి ఛైర్మన్.

...మిగతా 2లో

## ఇంజనీరింగ్ సెట్‌కు 94 శాతం హాజరు

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష శుక్రవారం ప్రారంభమైంది. తొలి రోజున ఉదయం 93.46 శాతం, సాయంత్రం 94.28 శాతం విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరైనట్టు ఈఏపీసెట్ కో కన్వీనర్ డాక్టర్ విజయ కుమార్ రెడ్డి తెలిపారు. ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మా కోర్సుల్లో ప్రవేశానికి జేఎన్‌టీయూహెచ్ నేతృత్వంలో ఉమ్మడి ప్రవేశ పరీక్ష (టీజీఈఏపీసెట్) నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రి, ఫార్మా సెట్ పూర్తయింది. శుక్రవారం మొదలైన ఇంజనీరింగ్ సెట్ ఈ నెల 4వ తేదీతో ముగుస్తుంది.

# 908 కళాశాలలు.. 3.93 లక్షల సీట్లు

(మొదటి పేజీ తరువాయి)

దోస్త్ కన్వీనర్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, విద్యామండలి ఉపాధ్యక్షుడు ఎస్‌కే మహమూద్, కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేశ్ తదితరులు దోస్త్ షెడ్యూల్ విడుదల చేశారు. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ ప్రకారం రిజర్వేషన్ అమలవుతుందన్నారు. విద్యార్థులను ఎంచుకునే ఒకటే విధానం ఈసారి ఉంటుందని చెప్పారు. దోస్త్ పరిధిలో 908 ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు కళాశాలలున్నాయని.. వాటిల్లో 3.93 లక్షల సీట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. విద్యామండలి ఛైర్మన్ దోస్త్ కన్వీనర్‌గా వ్యవహరించాలని ప్రభుత్వం ఆదేశించిందని, ఆ మేరకే తాను నడుచుకుంటున్నానని ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. దోస్త్ పరిధిలో, గురుకులాలు, నాన్ దోస్త్ పరిధిలో కలుపుకొంటే మొత్తం రాష్ట్రంలో 4.58 లక్షల డిగ్రీ సీట్లున్నాయని చెప్పారు.

దోస్త్ పరిధిలోకి రాకుండా సొంతంగా ప్రవేశాలు జరుపుకొంటున్న ప్రైవేటు కళాశాలలు 70 ఉన్నాయని ఛైర్మన్ చెప్పారు. వాటిని కూడా దోస్త్ పరిధిలోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల విద్యాశాఖ జేడీ ఆచార్య రాజేందర్‌సింగ్, అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ ఆచార్య బాలభాస్కర్ తదితరులు పాల్గొన్నారు. విద్యామండలి ఉపాధ్యక్షుడు ఆచార్య ఇటిక్యాల పురుషోత్తం ఈ కార్యక్రమానికి గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. ఉపాధ్యక్షుడు-1గా ఉన్న తనను సమావేశాలు, కార్యక్రమాలకు ఆహ్వానించడం లేదన్న అసంతృప్తితో ఆయన దూరంగా ఉన్నట్లు సమాచారం.

### అమ్మాయిలకు హాస్టళ్లు నిర్మిస్తాం

ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో స్థలం ఉన్న చోట అమ్మాయిలకు హాస్టళ్లు నిర్మిస్తామని కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు. దోస్త్ షెడ్యూల్ విడుదల అనంతరం ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డితో కలిసి ఆమె విలేకర్లతో మాట్లాడారు. గతేడాది 14 కళాశాలలు తమకు అదనపు సీట్లు కావాలని అడిగాయని, ప్రభుత్వం నిరాకరించడంతో హైకోర్టును ఆశ్రయించాయని చెప్పారు. అయితే శుక్రవారం ఆ కళాశాలల పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిందన్నారు.




దోస్త్ షెడ్యూల్‌ను విడుదల చేస్తున్న శ్రీదేవసేన, బాలకిష్టారెడ్డి. చిత్రంలో బాలభాస్కర్, రాజేందర్‌సింగ్, వెంకటేశ్, మహమూద్

**3 విడతల షెడ్యూల్ ఇలా...**

| అంశం | తొలి విడత... | రెండో విడత | మూడో విడత |
|---|---|---|---|
| రిజిస్ట్రేషన్ | మే 3 నుంచి 21వరకు (ఫీజు రూ.200) | మే 30 నుంచి జూన్ 8 వరకు (ఫీజు రూ.400) | జూన్ 13 నుంచి 19 వరకు (ఫీజు రూ.400) |
| వెబ్ ఆప్షన్ల గడువు | మే 10 నుంచి 22 వరకు | మే 30 నుంచి జూన్ 9 వరకు | జూన్ 13 నుంచి 19 వరకు |
| సీట్ల కేటాయింపు | మే 29 | జూన్ 13 | జూన్ 23 |
| ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ | మే 30 నుంచి జూన్ 6వరకు | జూన్ 13 నుంచి 18 వరకు | జూన్ 23 నుంచి 28వరకు |

- నోటిఫికేషన్ విడుదల : మే 2
- కళాశాలల్లో రిపోర్టింగ్(అన్ని విడతలు): జూన్ 24 నుంచి 28 వరకు
- తరగతుల ప్రారంభం(ఒకటో సెమిస్టర్): జూన్ 30

## జేఎన్‌టీయూలో విశ్వేశ్వరయ్య పీహెచ్‌డీ స్కీమ్

- ఇద్దరు ఫుల్‌టైమ్ పీహెచ్‌డీ స్కాలర్లకు ఫెలోషిప్

హైదరాబాద్ సిటీ, మే 2 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని డిజిటల్ ఇండియా కార్పొరేషన్(డీఐసీ) ప్రవేశపెట్టిన విశ్వేశ్వరయ్య పీహెచ్‌డీ స్కీమ్‌కు జేఎన్‌టీయూ హైదరాబాద్ ఎంపికైంది. ఈమేరకు పరిశోధనలు(పీహెచ్‌డీ) చేసే వారికి ఫెలోషిప్, ఆర్థిక తోడ్పాటును అందిస్తారు. విశ్వేశ్వరయ్య పీహెచ్‌డీ స్కీమ్ ఫర్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ ఫేజ్1ను జేఎన్‌టీయూలో అమలు చేసేందుకు డీఐసీ పీహెచ్‌డీ సెల్ ఇన్‌చార్జ్ సుదీప్‌కుమార్ బన్సల్ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. 2025-26 విద్యా సంవత్సరానికి జేఎన్‌టీయూలో ఈ స్కీమ్ కింద ఇద్దరు ఫుల్‌టైమ్ పీహెచ్‌డీ స్కాలర్లకు ఫెలోషిప్‌ను అందజేయనున్నారు. వీరికి ఐదేళ్ల వ్యవధిలో రూ.76,62,400 అందజేయనున్నారు. విశ్వేశ్వరయ్య పీహెచ్‌డీ స్కీమ్ కింద దేశవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ, ఐటీ ఆధారిత రంగాల్లో పరిశోధనలు పెంచాలని కేంద్రం నిర్ణయించింది.

# జేఎన్‌టీయూ సిలబస్ మార్పుపై కీలక భేటీ నేడు

## బీవోఎస్ కొత్త సభ్యుల నియామకం

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: పరిశ్రమలకు కావాల్సిన విధంగా కళాశాలల్లో విద్యార్థులకు శిక్షణే ప్రధాన లక్ష్యంగా సిలబస్‌లో మార్పులు చేయాలని జేఎన్‌టీయూ అధికారులు నిర్ణయించారు. ఇందుకు గత మూడు నెలలుగా కసరత్తు జరుగుతున్నప్పటికీ.. కొత్త వీసీ నియామకం తర్వాత ఈ దిశగా ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. ఇప్పటికే కాలపరిమితి ముగిసిన బోర్డ్ ఆఫ్ స్టడీస్(బీవోఎస్) పాత సభ్యుల స్థానంలో శుక్రవారం కొత్తవారిని నియమించారు. వీసీ ప్రొఫెసర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో వర్సిటీ అకడమిక్ అఫైర్స్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.వి.రమణ తదితరులతో సమావేశమై చర్చించారు. సబ్జెక్టుల వారీగా బీవోఎస్ సభ్యులుగా 14మందిని ఎంపిక చేశారు. సిలబస్ మార్పు 2022లో ఒకసారి జరిగింది. మూడేళ్ల తర్వాత సిలబస్‌లో మార్పు చేయనుండగా.. ఈ సారి విద్యార్థులు తరగతి గదిలో చదివే ప్రతి అంశం.. ప్రాక్టికల్‌గా ఆయా పరిశ్రమల్లో నైపుణ్యాభివృద్ధిని సాధించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అయితే తాజా కరికులమ్‌లో పారిశ్రామికవేత్తల భాగస్వామ్యాన్ని కూడా చేర్చనుండడం విద్యార్థుల నైపుణ్యాభివృద్ధిలో ఆహ్వానించదగిన పరిణామమని చెప్పొచ్చు. కోర్సు స్ట్రక్చర్, సిలబస్ మార్పు క్రతువును జులైలోగా పూర్తిచేయనున్నారు. ఆగస్టులో ప్రారంభమయ్యే మొదటి ఏడాది ఇంజినీరింగ్ విద్యార్థులకు కొత్త సిలబస్ అందుబాటులోకి వస్తుందని అకడమిక్ అఫైర్స్ డైరెక్టర్ రమణ చెప్పారు. ఈ మేరకు శనివారం వీసీ ప్రొఫెసర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి బీవోఎస్ సభ్యులతో కీలక భేటీ నిర్వహించనున్నారు. సాయంత్రం 3గంటలకు ఆయన ఛాంబర్‌లో జరిగే ఈ సమావేశంలో అధికారులు, బీవోఎస్ సభ్యులకు సిలబస్‌లో మార్పులపై వీసీ దిశానిర్దేశం చేయనున్నారు.

# నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి



వేడుకలను ప్రారంభిస్తున్న వీసీ టీకేకే రెడ్డి

కూకట్‌పల్లి: విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి అన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ 'వృద్ధి' పేరుతో ఏర్పాటు చేసిన వేడుకలను శుక్రవారం యూజీసీ ఆడిటోరియంలో ఆయన ప్రారంభించారు. పారిశ్రామికవేత్తలు డాక్టర్ పి.రత్నాకర్, డాక్టర్ త్రివిక్రమ్, కవిత తదితరులు మాట్లాడారు. కళాశాలతో పాటు ఉస్మానియా మరికొన్ని కళాశాలలకు చెందిన విద్యార్థులు వేడుకల్లో సందడి చేశారు. వేడుకలు శనివారం కూడా కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ సింధు, సంతోష్‌కుమారి పాల్గొన్నారు



## ఎప్‌సెట్ ఇంజినీరింగ్ స్ట్రీమ్ ఎగ్జామ్స్ షురూ

**తొలిరోజు 69,658 మంది అటెండ్**

హైదరాబాద్, వెలుగు: టీజీ ఎప్‌సెట్ ఇంజినీరింగ్ స్ట్రీమ్ ఎగ్జామ్స్ ప్రారంభమయ్యాయి. తొలిరోజు శుక్రవారం రెండు సెషన్లలో 74,205 మందికిగాను 69,658 మంది హాజరయ్యారని ఎప్‌సెట్ కన్వీనర్ డీన్ కుమార్, కో కన్వీనర్ విజయకుమార్ రెడ్డి తెలిపారు. వివిధ కారణాలతో 4,547 మంది అటెండ్ కాలేదు. ఫస్ట్ సెషన్‌లో 37,041 మందికిగాను 34,618 మంది హాజరుకాగా, సెకండ్ సెషన్‌లో 37,164 మందికిగాను 35,040 మంది హాజరయ్యారు. కాగా, పరీక్షా కేంద్రాలను టీజీసీహెచ్ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి, జేఎన్టీయూ వీసీ కిషన్ కుమార్ రెడ్డి, రెక్టర్ విజయకుమార్, కౌన్సిల్ సెక్రటరీ శ్రీరామ్ వెంకటేశ్ తదితరులు సందర్శించారు. శనివారం, ఆదివారం కూడా ఇంజినీరింగ్ స్ట్రీమ్ ఎగ్జామ్స్ కొనసాగనున్నాయి.

## T's degree courses to get flexible with new UGC formula

**NEW CURRICULUM UNDER UGC RULES**

- Telangana is aligning with UGC norms to offer flexible undergraduate courses
- State will adopt features like multiple entry/exit options & skill-based modules
- Telangana Council of Higher Education already began revising UG curriculum
- Emphasis on digital learning, holistic development and industry relevance
- Inputs taken from academia, industry, students, and vice-chancellors

Hyderabad: Thanks to new University Grants Commission (UGC) rules, students opting for undergraduate courses in degree colleges across Telangana are likely to enjoy more flexibility this year. The state is considering adopting key practices from the National Education Policy (NEP) 2020, such as multiple entry and exit options.

The chairman of the Telangana Council of Higher Education (TGCHE), V Balakista Reddy, said the revised curriculum will integrate several key UGC frameworks. "This includes the National Credit Framework (NCrF), apprenticeship-linked degree programmes, short-term skill modules, multiple exit and entry options, and digital pedagogy," he added. Officials said the council had already initiated the comprehensive revision of the undergraduate (UG) curriculum as part of a proactive move to align with NEP and UGC directives.

"We started revising the syllabus two months ago. This forward-thinking exercise underscores our commitment to modern education in the 21st century through digital learning, skill enhancement, and holistic development," Balakista Reddy said.

He emphasised that the TGCHE is fully aligned with the UGC's vision for curriculum modernisation. The council has taken the lead in revising UG courses to incorporate emerging trends in skill development, multidisciplinary learning, and experiential education as outlined in NEP 2020. "Our efforts focus on reducing content overload while embedding critical thinking, creativity and industry-relevant competencies," he added.

"This initiative aims to bridge the gap between academia and the dynamic needs of society, ensuring students are future-ready."

Balakista Reddy also mentioned that ongoing discussions with vice-chancellors, academia, industry partners, students, and various committees have been pivotal in shaping this initiative.



## TS Eapcet starts smoothly on Day 1

### POLICE BAN GATHERINGS AT NEET CENTRES



## TGCHE notifies DOST schedule for admission into degree courses

## జేఎన్‌టీయూలో వార్షిక మేనేజ్‌మెంట్ ఫెస్ట్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్‌కు చెందిన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ మేనేజ్ మెంట్, హైదరాబాద్ వారు వార్షిక మేనేజ్ మెంట్ ఫెస్ట్ వృద్ధి 2025ను విశ్వవిద్యాలయం పరిధిలోని యూజీసీ ఆడిటోరియంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఎన్‌టీయూ హెచ్ వీసీ ప్రొఫెసర్ టి.కిషన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఫెస్ట్లో జెఎన్‌టీయూ హెచ్, ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన అనేక కళాశాలల విద్యార్థులు అధికారిక, అనధికారిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పరిశ్రమల నుంచి ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరిలో డా.పి.రత్నాకర్, ప్రెసిడెంట్ హెల్త్కేర్, ఇన్ఫోమైండ్స్ ఇంక్, డా.త్రివిక్రమ్, ప్రతినిధి డెలాయిట్, ప్రముఖ మహిళా పారిశ్రామికవేత్త కావితా రాజేష్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకొని, ప్రస్తుత మార్కెట్ ధోరణులు, పరిశ్రమలోని అవకాశాలు, లీడర్‌షిప్ నైపుణ్యాలపై విలువైన సూచనలు అందించారు. కాలేజీ ప్రిన్సిపాల్ డా. సింధు , సంతోష్ కుమారి పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేటినుంచి దోస్త్ రిజిస్ట్రేషన్

**21 వరకు తుదిగడువు | 10 నుంచి వెబ్ఆప్షన్ల నమోదు**

• 29న తొలివిడత సీట్ల కేటాయింపు • మూడు విడతల్లో డిగ్రీ ప్రవేశాల కౌన్సెలింగ్ • జూన్ 30 నుంచి తరగతులు ప్రారంభం

• దోస్త్ నోటిఫికేషన్ విడుదల • 908 కాలేజీల్లో 3.93 లక్షల సీట్లు : ఉన్నత విద్యామండలి చైర్మెన్ బాలకిష్టారెడ్డి



# డిగ్రీ కోసం 'దోస్త్' రెడీ



# SFI submits memorandum to TGCHE

students in Kakatiya, Palamuru, Telangana, Satavahana, and Mahatma Gandhi, universities across the State is chaotic. The exams were supposed to be completed by the end of April, but were not completed. The schedule has not been announced yet. There has already been a lot of chaos after they were postponed twice.

"There are 4.80 lakh students studying in these five universities in the State. Out of these, more than one lakh students are studying in the final year. If these exams are not held, there is a possibility that the students studying in the final year will lose out. In the context of the fact that the dates for various entrance exams have already been announced in the State, there is a concern that the degree final year exams have not been completed," said T Nagaraju, State secretary, SFI .

He urged the Higher Education Council to promptly bring this issue to the attention of the State government, release the pending scholarships and fee reimbursements, and conduct examinations in coordination with college managements to safeguard the students' future.

# ఇయ్యాల్టి నుంచి దోస్త్ రిజిస్ట్రేషన్లు




దోస్త్ నోటిఫికేషన్ రిలీజ్ చేస్తున్న టీజీసీహెచ్ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన తదితరులు

- మూడు విడతల్లో డిగ్రీ అడ్మిషన్లు
- మే 10 నుంచి ఫస్ట్ ఫేజ్ వెబ్ ఆప్షన్లు, 29న సీట్ల అలాట్‌మెంట్
- జూన్ 30 నుంచి క్లాసులు

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో సర్కారు, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్ లైన్ సర్వీసెస్, తెలంగాణ (దోస్త్) నోటిఫికేషన్ రిలీజైంది. డిగ్రీ ఫస్టియర్‌లో 2025-26 విద్యాసంవత్సరానికి గాను అడ్మిషన్లను మూడు విడతల్లో చేపట్టనున్నట్లు విద్యాశాఖ అధికారులు ప్రకటించారు. ఫస్ట్ ఫేజ్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ శనివారం నుంచి ప్రారంభం కానుండగా, మే 29న సీట్ల అలాట్‌మెంట్ చేయనున్నారు. కాగా, జూన్ 30 నుంచి డిగ్రీ ఫస్టియర్ క్లాసులు మొదలుకానున్నాయి. శుక్రవారం హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ లో దోస్త్-2025 కమిటీ సమావేశం జరిగింది. అనంతరం కౌన్సిల్‌లో దోస్త్ నోటిఫికేషన్, షెడ్యూల్‌ను టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన రిలీజ్ చేశారు. స్టేట్‌లోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన, జేఎన్టీయూ, చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీల్లో బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీబీఎం, బీసీఏ, బీఎస్‌డబ్ల్యూ తదితర కోర్సుల్లో అడ్మిషన్లు చేపట్టనున్నారు. స్టేట్ టెక్నికల్ ఎడ్యుకేషన్ బోర్డు ఆధ్వర్యంలోని పాలిటెక్నిక్ కాలేజీల్లో డీ-ఫార్మసీ కోర్సుల్లోనూ ప్రవేశాలు కల్పించనున్నారు. రాష్ట్రంలోని సర్కారు, ప్రైవేటు, ఎయిడెడ్ డిగ్రీ కాలేజీలు 908 ఉండగా, వాటిలో 3,93,467 సీట్లు అందుబాటులో ఉన్నాయి. దీంతోపాటు 79 రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు ఉండగా, వాటిలో 23,654 సీట్లున్నాయి. అయితే రెసిడెన్షియల్ కాలేజీల్లో ఆయా సొసైటీలే ప్రవేశాలు నిర్వహిస్తుంటాయి. కాగా, ఈ నెల 3 నుంచి ఫస్ట్ ఫేజ్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుండగా, 10 నుంచి వెబ్ ఆప్షన్ల ప్రక్రియ మొదలు కానున్నది. 29న సీట్ల కేటాయింపు చేయనున్నారు. ఫస్ట్ ఫేజ్ రిజిస్ట్రేషన్ కు ఫీజు రూ.200 ఉండగా, సెకండ్ ఫేజ్, థర్డ్ ఫేజ్ రిజిస్ట్రేషన్ ఫీజు రూ.400 ఉంటుందని అధికారులు ప్రకటించారు. కార్యక్రమంలో హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ వైస్ చైర్మన్ మహమూద్, కౌన్సిల్ సెక్రటరీ శ్రీరామ్ వెంకటేశ్, కళాశాల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

**40 హెల్ప్ లైన్ సెంటర్లు**

డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియలో విద్యార్థులకు సహాయం అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 40 హెల్ప్ లైన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు కౌన్సిల్ చైర్మన్ బాలకిష్టారెడ్డి చెప్పారు. ఆధార్ వివరాల్లో పొరపాట్లు, అప్‌లోడ్ చేసిన సర్టిఫికెట్లలో ఏమైనా లోపాలుంటే వాటికి ఆయా సెంటర్లలో పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు. జిల్లా హెల్ప్ లైన్ సెంటర్లు 33, వర్సిటీ హెల్ప్ లైన్ సెంటర్లు ఆరు, రాష్ట్ర స్థాయి సెంటర్ ఒకటి ఉంటుందని వెల్లడించారు. విద్యార్థులు దోస్త్ వెబ్ సైట్ https://dost.cgg.gov.in ద్వారా విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. స్టూడెంట్ మొబైల్ నంబర్ కు ఆధార్ లింక్ చేసి ఉంటే, నేరుగా తమ మొబైల్ కు వచ్చిన ఓటీపీ ద్వారా దోస్త్ వెబ్ సైట్ లో నమోదు చేసుకోవచ్చు.

# రేటింగ్ పేరిట బీటెక్ విద్యార్థికి రూ.7.8 లక్షలకు టోకరా

కమలాపూర్, న్యూస్‌టుడే: సైబర్ మోసగాళ్లు ఓ బీటెక్ విద్యార్థికి టోకరా ఇచ్చి ఏకంగా రూ.7,83,500 కొల్లగొట్టిన ఘటన హనుమకొండ జిల్లాలో జరిగింది. కమలాపూర్ సీఐ హరికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. కమలాపూర్ మండలం ఉప్పులపల్లి గ్రామానికి చెందిన యువకుడు బీటెక్ చదువుతున్నాడు. గత నెల 16న ఓ నంబరు నుంచి వాట్సాప్‌లో సందేశం వచ్చింది. అందులో సూచించిన విధంగా ఓ హోటల్‌కు గూగుల్ మ్యాప్స్‌లో రేటింగ్ ఇచ్చాడు. దీంతో సైబర్ నేరస్థులు మరో లింక్ పంపించి టెలిగ్రామ్‌లో టాస్క్ చేయాలని సూచించారు. వారు చెప్పిన విధంగా రేటింగ్ ఇస్తూ టాస్క్ పూర్తి చేశాక.. క్రిప్టో కరెన్సీలో పెట్టుబడి పెడితే రెట్టింపు లాభం వస్తుందని నమ్మించి మొదట రూ.1,000 ఫోన్ పే ద్వారా స్వీకరించారు. అది మంచి రిటర్న్స్ వచ్చినట్లు చూపడంతో విద్యార్థి రేటింగ్ ఇస్తూ ఏప్రిల్ 29న రూ.లక్ష, తరువాత మరో రూ.79 వేలు ఇలా మొత్తం రూ.7,83,500 వారి చెప్పిన ఖాతాకు చెల్లిస్తూ పోయాడు. తిరిగి డబ్బులు రాకపోయేసరికి మోసపోయానని గ్రహించి సైబర్ పోలీసులను ఆశ్రయించారు. వారి సూచనతో శుక్రవారం కమలాపూర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది.

# Notification for degree college admissions released

The Hindu Bureau
HYDERABAD

The Telangana Council of Higher Education (TGCHE) on Friday released the notification for Degree Online Services, Telangana (DOST-2025) for admissions to undergraduate programmes in the various State universities.

TGCHE chairman and DOST convener V. Balakista Reddy and Commissioner, Collegiate Education A. Sridevasena participated in the release. DOST will be a single online window on the official website https://dost.cgg.gov.in.

All students who have passed the Intermediate are eligible to apply through DOST. The phase-I registrations with a fee of ₹200 will begin on May 3 and continue till May 21. The phase-I seat allotment will be done on May 29, following which the phase-II registrations with a fee of ₹400 will begin on May 30. The seat allotment will be done on June 13.

The phase-III registrations with a fee of ₹400 will continue from June 13 to 19, and seat allotment will be disclosed on June 23. As per the notification, classwork of all undergraduate programmes in semester-I will begin on June 30.

For admissions to D. Pharmacy, the schedule will be announced in the last week of May. TGCHE vice-chairman SK. Mahmood, Secretary Sriram Venkatesh and other officials were present.